# నినాదం
నిఖార్సైన జర్నలిజం

శనివారం
20 జూలై 2024

తెలంగాణ ప్రాంతీయం




## ఆశాల సమస్యలపై మాట్లాడాలి

### ఎమ్మెల్యేకు ఆశ వర్కర్స్ వినతి పత్రం

**మల్కాజిగిరి, జులై 19(నినాదం న్యూస్)**
ఆశలకు ఫిక్స్ డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, అసెంబ్లీలో ఆశా వర్కర్స్ సమస్యలపై మాట్లాడాలని శుక్రవారం మల్కాజిగిరి పీ హెచ్ సి పరిధిలోని ఆశ వర్కర్స్, సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, తప్పకుండా అసెంబ్లీ సమావేశాలలో తప్పకుండా ఆశల జీతాలు ఇతర సమస్యల పరిష్కారం గురుంచి మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ ఆశలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఆశలకు ఎగ్జామ్ పెట్టడాన్ని రద్దు చేయాలని,15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మనీ పేస్టులో పొందపర్చిన హామీలు, ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషనర్ గారు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, గతంలో ఇచ్చినట్లు రెగ్యులర్ గా రెండవ తేదీన జీతాలు ఇవ్వాలన్నారు. ఆశాలకు మట్టి ఖర్చులకి రూ.50 వేలు ఇస్తున్నట్లు సర్కులర్ జారీ చేయాలని, ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50వేలు ఇస్తున్నట్టు సర్కులర్ జారీ చేయాలని, ఆశా వర్కర్లకు ఏఎన్ఎం జేఎన్ఎం అవకాశాన్ని కల్పించాలన్నారు. సంవత్సరానికి 20 వేతనంతో కూడిన క్యాజువల్ లీవులు ఇవ్వాలని, ఆశాలకు ప్రసూతి సెలవుల సర్కులర్ జారీ చేయాలి. ఆశా వర్కర్లకు ఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి. ఆశ వర్కర్ల పని మొబైల్ ఫోన్ లో చేయాలని అంటున్నారు. కానీ వారికి ఫోన్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, ఆశ వర్కర్లకు డేటా బ్యాలెన్స్ తో పాటు మొబైల్ ఫోన్ లు ఇవ్వాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మౌలాలి, ఏకలవ్య నగర్, సఫిల్ గూడ, వినాయక నగర్ తదితర పి హెచ్ సి ల నుండి అధిక సంఖ్యలో ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటే నమ్మకం

- రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**చేవెళ్ల జూలై 19 (నినాదంన్యూస్):**
నాటి నుంచి నేటి వరకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అంటే నమ్మకం అని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి భీమ్ భరత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో ఉన్న మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం వల్ల రైతుల్లో ఆనందం వ్యక్తం మవుతుందనీ పేర్కొన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లే రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ లు పడాల ప్రభాకర్, దావల్ గారి గోపాల్ రెడ్డి, రామ చంద్రయ్య, కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి గోపాల్ యాదవ్, మల్గారి మల్ రెడ్డి, మద్దూర్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, సాయి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ బురాన్ సురేష్, మహేందర్, మల్లేష్ పాల్గొన్నారు.






## రుణమాఫీతో సంబురాలు

-సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన రైతులు గ్రామస్తులు

**చేవెళ్ల జూలై 19 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుంది. అందులోనూ భాగంగానే రైతులకు ఏకకాలంలో 2 లక్షలు రుణమాఫీ అమలుపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, మాజీ ఎంపీటీసీ బక్క రెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి బక్కక రెడ్డి రవీంందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు గ్రామస్తుల్ను సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, వచ్చిన వెంటనే మొదటి విడతలో లక్ష రూపాయల రుణమాఫీకి శ్రీకారం చుట్టిందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తుందని, రైతులను రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు కాంగ్రెస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ప్రసన్న లక్ష్మికి ఘనంగా వీడ్కోలు

**అల్వాల్, జూలై 19 (నినాదం న్యూస్)**
అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ప్రసన్న లక్ష్మి ఆమనగల్ ఆస్పత్రికి బదిలీపై వెళ్లారు. ఆస్పత్రి సిబ్బంది స్థానిక నాయకులు ఆమెను ఘనంగా శాలువలతో సత్కరించారు. అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పది సంవత్సరములు డాక్టర వృత్తిలో కొనసాగారు. మృదస్వభావి,ప్రతి సిబ్బందితో సోదర సోదరి భావంతో కలిసిమెలిసి ఉన్నారు. ఆమె బదిలీపై వెళుతున్న తరుణంలో సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనగ్, రేడియాలిస్ట్ డాక్టర్ సంధ్య, వీరయ్య, అరుణ, మరియరాణి, అబ్రహం, జగన్ శ్రీకాంత్, మనోహర్, రాహుల్, సురేందర్ రెడ్డి, చెట్ల లక్ష్మణ్, కన్నా గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుల ఆగడాలకు హద్దే లేదా?

- పేద ప్రజల భూములు లాక్కుంటే సహించం
- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్






# భూ కబ్జాదారుల ఆగడాలకు హద్దే లేదా?

**కుత్బుల్లాపూర్, జులై 19 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భూ కబ్జాదారుల ఆగడాలకు హద్దే లేదా అంటూ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ లాలసాహెబ్ గూడకు చెందిన దారా పద్మావతితో కలిసి నేడు షాపూర్ నగర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దారం పద్మావతీ మాట్లాడుతూ సర్వే నెంబర్ 344/1,345/1లో మా సొంత భూమి లోకి వెళుతుంటే కెఎల్ యూనివర్సిటీ సెక్యూరిటి సూపర్వైజర్ సిబ్బంది రానివ్వలేదని, ఈ విషయమై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఎందుకు చెప్పారని వాళ్ళ సిబ్బంది, కుమారుడు దారం నర్సింగ్ రావు పై భౌతిక దాడి చేశారు. మా యాజమాన్యం మిమ్మల్ని చంపి పేగులు మెడలో వేసుకోమన్నారని, మరోసారి ఇక్కడికి వస్తే చంపేస్తామని బెదిరించినట్లు పేర్కొన్నారు. ఈ విషయం కేస్ లో యాజమాన్యం పై కాకుండా సిబ్బంది పై వేశారని ఇప్పటికైనా న్యాయం చెయ్యాలని అన్నారు. అనంతరం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ గతంలో గాజులరామారం లో విలేకరులపై, రెవెన్యూ అధికారులపై దాడులు జరిగినా కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల నేటికి ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బాధితులతో కలిసి కమిషనర్ వద్దకు వెళతామని అన్నారు. దాడులు చేసిన సిబ్బందిపై, ఈ దాడులు చేయించిన యాజమాన్యం పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు దారం పద్మావతి, దారం నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్, కోశాధికారి సదానంద,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ బొల్లారం డివిజన్లో కార్పొరేటర్ పాదయాత్ర

**అల్వాల్, జూలై, 19 (నినాదం న్యూస్)**

ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం చిన్నన్న తోట ఓల్డ్ ఆల్వాల్ మచ్చ బొల్లారం డివిజన్‌లోని కాలనీలలో పాదయాత్ర నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా కాలనీలలో ఆలయాల వద్ద శుభ్రపరచాలని రోడ్లు ప్యాచ్ వర్క్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీశైలం కొండయ్య, సంపత్ యాదవ్, విష్ణు, వెంకటేష్, నవీన్, శకుంతల, విజయ, రమాదేవి, ఆర్డబ్ల్యూఏ స్వాతి, పూర్ణచందర్, యాదగిరి, శ్రావణ్, దుర్గా రెడ్డి, వెంకట్రావు, బలరాం, నర్సింగ్, రాము, పాల్గొన్నారు



# పేదలను గుర్తించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

## కురుమ సంఘం ప్రధాన కార్యదర్శికాషా నగేష్



**అల్వాల్, జూలై 19( నినాదం న్యూస్)**

పేద ప్రజలను గుర్తించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కాషా నగేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా నారాయణపేట నియోజకవర్గం పరిధిలోని ఏక్లాస్ పురం లో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి నగేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో అధికారంలోకి వచ్చి పేద ప్రజలను గుర్తించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. మన ఐదు వేళ్ల నోటిలోకి వెళ్తున్నాయంటే దానికి కారణం రైతు రైతు పండిస్తున్న పంటని గిట్టుబాటు ధర అందిస్తూ, రైతు రుణమాఫీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాషా తారక్, కాషా తాయప్ప, డబ్బా ఊషప్ప, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కురుమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

**ఖానాపూర్ 19 (నినాదం న్యూస్)**

రా ష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రుణమాఫీ హామీని మాట నిలబెట్టుకు న్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కి, గ్రామల రైతులు ఘనంగా పాలభిషేకం చేశారు. ఖానాపూర్ మండలంలో గల బీర్నంది, సుర్జపూర్ గ్రామాల్లో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి అదేశాలమేరకు రుణ మాఫీ చేసిన సందర్భంగా రాహూల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కి ఘనంగా పాలభిషేకం చేశారు. గ్రామల రైతులు ఘనంగా అభినందనలు తెలిపారు. వేరువేరు ~ జరిగిన కార్యక్రమాల్లో ఖానాపూర్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వెంకాగౌడ్, జంగిలి శంకర్, రాజు నాయక్, శ్రీనివాస్, గంగన్న, రామచందర్, మల్లేశ్, బలరాం, సంగు పటేల్, భీమన్న, లాగేల రాజన్న, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## మేడ్చల్ జిల్లా ముదిరాజ్ మహాసభ

**అల్వాల్, జూలై,,19 (నినాదం న్యూస్)**

మల్కాజ్గిరి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చెరుకుసాంబరాజ్ ముదిరాజ్, కమిటీ ఆధ్వర్యంలో, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తంలో ముదిరాజ్ బంధువులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఇచ్చిన వినతి పత్రాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పంపించాలని మల్కాజ్గిరి తహసీల్దార్ కె.వి.వి సీతారాంకి వినతి పత్రాన్ని అందజేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు హాజరైన ముదిరాజ్ బంధువుల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రచార కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి ముదిరాజ్, మల్కాజ్గిరి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చెరుకు సాంబరాజ్ ముదిరాజ్‌లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ముదిరాజ్ కులస్తులను బీసీ (డి) నుండి బీసీ (ఎ) లోకి పునరుద్దరణ చేసి తక్షణమే బీసీ (ఎ) లోకి మార్చడం జరగాలి,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నిలప్పుడు ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అన్నారు. తెలంగాణ సమాజంలో ముదిరాజ్ లు అధిక జనాభాను కలిగి వున్నారని 56% బీసీ జనాభాలో 13% పైగా ముదిరాజుల జనాభా ఉన్నదని, వారు అత్యంత పేదరికంలో, మరియు దుర్భరమైన పరిస్థితుల్లో జీవనాన్ని కొనసాగిస్తు సమాజంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలల్లో అత్యంత తక్కువ స్థాయిలో మా ప్రాతినిధ్యం ఉన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాము అన్నారు. ముదిరాజ్ ల అభివృద్ధి కొరకు మీరు ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాద ములు అన్నారు. ఈ సొసైటీకి సంవత్సరానికి 1000 కోట్లు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. చెరువు, కుంటలపై, మత్స్య సంపదపై ముదిరాజ్, గంగ పుత్ర, గూండ్ల కులాలకు హక్కులు కల్పించి చట్ట పరమైన ఆదేశాలు కల్పించాలి, మత్స్య కారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు కేటాయించాలి, 75% సబ్సిడీ తో సంక్షేమ పథకాలు చేపట్టాలి,తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు" ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలి,ఈ బోర్డుకు ముదిరాజ్ ను చైర్మన్ గా నియమించాలి,50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ మత్స్య కారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలి, ముదిరాజ్ ల కోసం ప్రతేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి, ఉచిత చేప పిల్లల పంపిణి పథకం మత్స్య కారులకు చేరే విదంగా పంపిణి చేపట్టాలి, రాజకీయ రంగంలో ముదిరాజ్ లకు ప్రతినిధ్యం పెంచడానికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి, శాసన మండలిలో స్థానాలు, రాజ్య సభలో 1 రాజ్య సభ సభ్యుడి స్థానం కల్పించాలి, 10 కార్పొరేషన్ లల్లో ముదిరాజ్ లకు చైర్మన్లుగా నియమించాలి,మేము కోరుతున్న పై అంశంలపై ప్రభుత్వం సానుకూల ంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్ట వలసిందిగా కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గద్వాల వంశీ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొల్లు సంపత్ ముదిరాజ్, కోశాధికారి దండు ప్రసాద్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కటికల బిక్షపతి ముదిరాజ్, ఊదారి కృష్ణ మూర్తి ముదిరాజ్, ప్రచార కార్యదర్శి శివంది ఆంజనేయలు ముదిరాజ్, జోడు మహేష్ ముదిరాజ్, కటికల రమేష్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, బండి రమేష్ ముదిరాజ్, కాయిత పరశురామ్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, పరశురామ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి చేయూత

**భీమదేవరపల్లి జూలై 19 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మిశెట్టి కొమురయ్య సతీమణి బొమ్మిశెట్టి ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మిశెట్టి కొమురయ్యను పరామర్శించి ఓదార్చారు. అనంతరం పెద్ది వసంత మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు, కొమురయ్యకు అందించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, శంకర్, సదానందం, వల్లెపు మహేందర్, వెంకన్న, సుధాకర్, ఐలయ్య, జంపయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.



# రైతులను వంచించి మోసం చేసింది కాంగ్రెస్ సర్కార్

**జమ్మికుంట, జూలై 19 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నికల సందర్భంగా రుణమాఫీ విషయంలో చెప్పింది ఒకటని , నేడు చేస్తుంది మరొకటని , రుణమాఫీ విషయంలో 6 పేజీల నియమ నిబంధనలు ,కొర్రీలు పెట్టి రుణమాఫీ ఎవరికి చేశారో అర్థం కాని పరిస్థితి ఉందని , రైతు భరోసా ను ఎగ్గొట్టి రుణమాఫీ పేరిట డ్రామాలు మొదలుపెట్టిందని , కాంగ్రెస్ సర్కార్ రైతాంగాన్ని వంచించి మోసం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు.. శుక్రవారం హుజరాబాద్ లో స్థానిక బిజెపి శ్రేణులతో ముఖ్య సమావేశం జరిగింది. సమావేశ అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను గోస పెట్టిన ఏ ప్రభుత్వాలు కూడా మనగడ సాధించలేదని, రైతుల కష్టాలు పట్టని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వాళ్ల ఉసురు తగలడం ఖాయమన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డదారులైన తొక్కి అధికారంలోకి రావాలనుకుని, అడ్డగోలు హామీలు ఇవ్వడమే కాకుండా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న తర్వాత తెలంగాణ ప్రజలు మరోసారి మోసపోయి దగాపడ్డమనే భావన ఏర్పడిందన్నారు. ప్రధానంగా రైతు రుణమాఫీ విషయంలో 34 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అన్ కండిషనల్ గా ఒకేసారి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చి నిబంధనలను తెరపైకి తెచ్చారన్నారు.ఎద్దు



ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని, రక్తాన్ని చెమటగా మార్చి, రెక్కలు ముక్కలు చేసుకుని.,ఆరుగాలం కష్టపడి ప్రజలకు బుక్కెడు బువ్వ పెట్టే రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉంద న్నారు. అప్పుల బాధ పోతది అని ఎదురుచూస్తున్న తెలంగాణ రైతులకు కాంగ్రెస్ సర్కార్ నిరాశను మిగిల్చిందని , రైతులకు రుణమాఫీ ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కాకముందు అయిన తర్వాత రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఒకసారి ప్రజలంతా గమనించాలన్నారు. ఆనాడు ఎందుకు రుణాలు కడుతున్నారు, కట్టకండి..కట్టిన వాళ్ళు ఉంటే వెంటనే బ్యాంకుకు వెళ్లి 2 లక్షల రూపాయల రుణం తీసుకోండి అని చెప్పిన . రేవంత్ రెడ్డి నేడు మాట మారుస్తున్నారని మండిపడ్డారు. రేషన్ కార్డు పేరుతో సగం మందికి,ఇన్కమ్ టాక్స్ పేరుతో 20%, రీ షెడ్యూల్ చేసుకున్న పేరుతో ఇంకొంత మందికి మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఏడు నెలలు గడవకముందే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. రైతులకు క్వింటాల్కు 500 బోనస్ ఇస్తామని చేతులెత్తేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చిత్తు కాగితంతో సమానంగా చూస్తున్నారని, ఆగమాగంగా ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ రాజకీయాలను చేస్తున్నారు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం నిజాయితీ ఉన్న చిత్తశుద్ది ఉన్న అన్ కండిషన్ గా రుణమాఫీ చేయాలని , రైతు లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు బింగి కరుణాకర్, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మండల అధ్యక్షులు రాముల కుమార్, జిల్లా నాయకులు , పట్టణ మండల నాయకులు, వివిధ మోర్చా అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు భూత్ అద్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల దృష్టి మళ్లించడానికే సంబరాలు

**మల్యాల , జులై 19(నినాదం న్యూస్)** ఎన్నికలకు ముందు రైతును రాజు చేస్తానని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రుణమాఫీ చేశామని సంబరాలు చేసుకోవడం కాంగ్రెస్ పై రైతులకు ఉన్న వ్యతిరేక దృష్టిని మరల్చడానికేనని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మరి పెల్లి సత్యం విమర్శించారు. శు క్రవారం ముల్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 తారీఖున మొట్టమొదటి సంతకం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ, ధరణి పోర్టల్ రద్దు పై చేస్తామని గొప్పలు పోయిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఆ హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడం రైతులను మోసగించడమే అని విమర్శించారు.



ఎన్నికలకు ముందు ఎకరానికి ఏటా 15 వేల భరోసా ఇస్తామని చెప్పి గత రబీలో ఇవ్వాల్సిన రైతు భరోసా పంట కోతకు వచ్చే సమయంలో ఇచ్చారని ఖరీఫ్ కు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వకపోవడం తో రైతులు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. తాలు ,తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం రైతులు అమ్మిన ధాన్యానికి రసీదులు ఇవ్వకుండా మిల్లర్లతో కుమ్మక్కై అడ్డగోలు కోతలు విధించి రైతుల పొట్ట కొట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, మల్యాల మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ కుమార్, గాజుల మల్లేశం, మౌనిక్ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో మహిళా సాధికారతపై అవగాహన

**మల్యాల, జులై 19(నినాదం న్యూస్)** మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో శుక్రవారం మహిళా సాధికారత ఆధ్వర్యంలో మహిళలకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మారుతి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్ర బృందం సభ్యులు స్వప్న, హేమశ్రీ లు మహి ళల ఆర్థిక అభివృద్ధి, బేటి బచావో బేటి పడావో పథ కం వివరాలు, ఆడపిల్లల చదువు యొక్క ప్రాము ఖ్యత, చెడు, మంచి నడవడిక గురించి, సెల్ ఫోన్ సోషల్ మీడియా వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ,బాల్య వివాహ నిషేధ చట్టం ,మహిళా సంరక్షణ చట్టాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు, వృద్ధులకు అవసరమైన హెల్ప్ లైన్ నంబర్లు తెలిపి వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ




కోఆర్డినేటర్ సంఘని గంగరాజం, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బాసటగా నిలిచిన గాదె ప్రభాకర్ పటేల్

### -నిరుపేదలకు సేవ చేయడమే గంగ్రపల్లి సేవ ఫౌండేషన్ లక్ష్యం.



**జమ్మికుంట, జూలై 19 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం గంగ్రపల్లి గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన వారి కుటుంబాలను గంగ్ర పల్లి ప్రజా సేవకుడు గంగ్ర పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్ ఉర్ఫు ప్రవీణ్ కుమార్ గాదె దినేష్ పటేల్ శు క్రవారం పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు. కట్కోజ్వల కుమార్ స్వామి అనారోగ్యంతో చనిపోవడం తో తన కుటుంబానికి సాయంగా పుల్లయ్య గారి లింగారావ్ వంతుగా 2000 రూపాయలు ఇవ్వడం జరిగింది అలాగే గంగ్రపల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్ 1000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది శ్యామల వైష్ణవి చనిపోయిన విషయం అందరికీ తెలిసింది తన వంతు సాయంగా పోలీస్ మల్హాల్ రావు 1000 రూపాలు గాదె రాజయ్య రాధా 1000 రూపాయలు కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.

## జమ్మికుంట ఎస్ఐ రాజేష్ బదిలీ

### -నూతన ఎస్ ఐ గా టి వివేక్



**జమ్మికుంట, జూలై 19 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న ఎస్ రాజేష్ కరీంనగర్ కు బదిలీ అయ్యారు. జమ్మికుంట పట్టణానికి నూతన ఎస్సై గా కరీంనగర్ కమిషనరేట్ ఆఫీసులో పనిచేస్తున్న టి వివేక్ జమ్మికుంటకు రానున్నారు. జమ్మికుంట ఎస్సైగా అతి తక్కువ కాలం విధులు నిర్వహించిన ఎస్ రాజేష్ ప్రజల అభిమానాన్ని చురగొన్నారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేస్తూ తనదైన శైలిలో ప్రజలకు పలు సేవలందించారు. ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తన విధులను నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా రాజేష్ కరీంనగర్ కు బదిలీ కావడం జరిగింది.

## హుజురాబాద్ ఎస్సై గా యూనస్ అహ్మద్ అలీ

**జమ్మికుంట, జూలై 19 (నినాదం న్యూస్):**




హుజురాబాద్ పట్టణ ఎస్సైగా యునస్ అహ్మద్ బదిలీపై రాను న్నారు గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై సాంబయ్య ను కరీంనగర్ సిసిఎస్ కు బదిలీ చేసినట్లు కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. బదిలీపై వస్తున్న యూనిస్ అహ్మద్ జమ్మికుంట ఎస్సైగా విధులు నిర్వహించారు. అనంతరం సాధారణ బదిలీలో భాగంగా కరీంనగర్ కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వస్తున్నారు.

# కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం న్యూస్) :** ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. అయితే వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డి.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్ తదితరులు ఉన్నారు.

## వైద్యులు సునీల్ కుమార్, మాదల కిరణ్ సేవలు మరువలేనివి



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ మెడికల్ కాలేజీ సీనియర్ ప్రొఫెసర్ గా, హెచ్ ఓ డి గా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందించి గాంధీ మెడికల్ కాలేజ్ కు బదిలీపై వెళ్తున్న ప్రొ.డాక్టర్ సునీల్ కుమార్, అనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ మాదాలకు ఘనంగా సన్మానించారు. శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని సెమినార్ హాల్లో జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం దళిత కళ్యాణ్ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రొ.సునీల్ కుమార్, మాదాల కిరణ్ కుమార్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్ర గైక్వాడ్ మాట్లాడుతూ వైద్యులు సునీల్ కుమార్, కిరణ్ మాదాలలు పేద, బడుగు వర్గాల రోగులకు అందించిన సేవలు మరువ మరువలేనివని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో జూనియర్ డాక్టర్లు, దళిత కళ్యాణ్ సమితి జిల్లా అధ్యక్షులు దౌలత్ చక్రి, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు రామచంద్ర గైక్వాడ్, కార్యవర్గ సభ్యులు అశోక్ వాగు, మారి భీమ్రావు, శేషారావు, సందీప్, దయానంద్ ఉన్నారు.

## సదా సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ..



**కోల్ బెల్ట్ ప్రతినిధి జులై 19( నినాదం న్యూస్):**
హరితవనం కార్యక్రమాన్ని పురస్కరించుకొని సదా సేవ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో పట్టణంలోని పలు వీధులలో శుక్రవారం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సదా సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగి సంతోష్ మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విదిగా మొక్కలను నాటాలని కోరారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వలన వాతావరణం కలుషితం కాకుండా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సుద్దాల జనార్ధన్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు జియో ఫొటో అటెండెన్స్ రద్దు చేయాలి

**సిర్పూర్, జూలై 19(నినాదం న్యూస్):** ఉపాధ్యాయులకు జియో ఫోటో అటెండెన్స్ రద్దు చేయాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రావు అన్నారు.శుక్రవారం చింతల మానేపల్లి మండలంలో పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుర్గం కుర్మాదాస్, రౌతు రవి ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. డబ్బా, చింతల మానేపల్లి ,బాబాసాగర్ గంగాపూర్, బాబా సాగర్ తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఎటుకూరు శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏటుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నియమాల ప్రకారం రోజువారి హాజరు పట్టికలో మాత్రమే సంతకం చేస్తారని, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ ఉంటుందన్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 15 మండలాల్లో మారుమూల ప్రాంతాల్లో చాలా పాఠశాలలు బస్సు సౌకర్యం లేనివని, ఆటో సౌకర్యం, రోడ్డు సౌకర్యం లేని పాఠశాలలు ఉన్నాయన్నారు. ఫోన్ సిగ్నల్స్ రాని పాఠశాల అనేకం ఉన్నాయని తెలిపారు.

## స్నేహ సొసైటీలో ఘనంగా బోనాల సంబురాలు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం న్యూస్) :** స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దిశా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సుధాకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ సొసైటీ జిల్లాలో హెచ్ ఐవి, ఎయిడ్స్ నివారణకు క%-%షి చేస్తుందని దానిలో భాగంగా మహిళా సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, ట్రాన్స్ జండర్లతో పని చేస్తూ ఆషాడమాసంలో అమ్మవారికి బోనాలు తీయడం జరుగుతుందన్నారు. అంటు వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని అమ్మవారి ఆశీర్వాదం కొరకు బోనాలు తీయడం జరుగుతుందని ఈ బోనాల ఊరేగింపు మారుతినగర్ లోని స్నేహ సొసైటీ నుంచి గౌతంనగర్ లోని మైసమ్మగుడి వరకు కొనసాగుతుందన్నారు. ఈ బోనాలను ట్రాన్స్ జండార్ లు వంశీప్రియ, రక్షా సుచిత్ర, వినీతలు,శివసత్తులు నరహరి, అర్చిత్, మహతిలు బోనాలు ఎత్తి ఊరేగింపుగా వెళ్లారు.స్నేహ సొసైటీ ప్రాజెక్టు డై రెక్టర్ ఎస్.సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, ప్రోగ్రాం మేనేజర్ మోయిజ్ అహ్మద్, విజయ్ పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**-పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



**జగిత్యాల జూలై 19(నినాదం న్యూస్):** రైతు సంక్షేమం కోసం పాటుపడేదే కాంగ్రెస్ ప్రభుత్వం అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల మండలం నర్సింగాపూర్ గ్రామం వంజరి పల్లె గ్రామాల రైతులు, స్థానిక నాయకులు శుక్రవారంనాడు గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత 1 లక్ష రూపాయలు రుణమాఫీ చేయడంతో రైతులు నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులతో పాటు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 19(నినాదం న్యూస్ )**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకంలో అర్హత గల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి సందర్శించి రుణమాఫీ పథకం నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రారంభించిన రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా 1 లక్ష రూపాయల లోపు రుణం రైతుల ఖాతాలలో నిధుల జమపై దృష్టి సారించాలని, రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా నిబంధనల మేరకు జమ అయిన రుణ మొత్తాన్ని రైతులకు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అర్హత గల ప్రతి రైతుకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, బ్యాంకు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ..

**కోల్ బెల్ట్ ప్రతినిధి జులై 19 (నినాదం న్యూస్):**
మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని మందమర్రి గ్రామంలో10మంది నిరుపేదలకు శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఇబ్రహీం,అధ్యక్షులు పెద్ది రాజన్న లు మాట్లాడుతు ప్రతినెల మాఊరు సేవా సంఘం తరపున నిరుపేదలను గుర్తించి సంఘం ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఎవరైనా సరే దాతలు సంఘం ఆధ్వర్యంలో వస్తు రూపంలో పేదవారికి దానం చేయవచ్చని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలి

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**
**-మోర్తాడ్ సీ.హెచ్.సీ, గాండ్లపేట్ పాఠశాల తనిఖీ**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం న్యూస్) :** విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. శుక్రవారం ఆయన మోర్తాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, గాండ్లపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డ్, ఆక్సిజన్ ప్లాంట్, లేబర్ రూమ్, మెటర్నిటీ వార్డు, రోగులు, వారి సహాయకులకు భోజనం తయారు చేస్తున్న కిచెన్ రూమ్, వ్యాక్సినేషన్ గది తదితర వాటిని పరిశీలించారు. 30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన వారికి స్థానికంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. సీ.హెచ్.సీలోనే కాన్పులు జరుగుతున్నాయా అని ప్రశ్నించగా, సాధారణ కాన్పులను స్థానికంగా నిర్వహిస్తున్నామని, సిజీరియన్ చేయాల్సిన కేసులను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్ సమాధానం ఇచ్చారు. పాముకాటుకు గురైన వారికి కూడా ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉందని, సరిపడా మందులను సిద్ధంగా ఉంచుకున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అవసరమైన మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని హితవు పలికారు. సీ.హెచ్.సీ పరిసరాల్లో పిచ్చిమొక్కలు పేరుకుపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వైద్యుల కొరత తీవ్రంగా ఉందని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, నూతన భవనంలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నందున స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఆసుపత్రికి మార్చురీ మంజూరైనందున వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కాగా, గాండ్లపేట్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తయినందున తక్షణమే ఎం.బీ రికార్డు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని, తద్వారా వర్క్ ఏజెన్సీలకు బిల్లులు మంజూరు చేయవచ్చని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టర్ మోర్తాడ్ శివారులో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మోర్తాడ్ ఎంపిడిఓ ఆఫీసులో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి, దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి**
- **శాయంపేటలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన సీఐ వరగంటి రవి**




**జమ్మికుంట, జూలై 19 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలు మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం శాయంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీ చరవాణి లకు ఎవరైనా అపరిచిత వ్యక్తి లింకులు మెసేజ్లు పంపి ఓటీపీలు అడిగితే చెప్పవద్దని మీకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు వారికి పంపవద్దని సూచించారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరగాళ్లు ప్రజల వారి అకౌంట్లో నుండి డబ్బులు మాయం చేస్తున్నారని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సిఐ తెలిపారు. అంతేకాకుండా చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని పిల్లలు ఏం చేస్తున్నారు ఎక్కడికి పోతున్నారు అనే విషయాలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని సూచించారు. యువతను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించే వరకు శక్తి వంచన లేకుండా కష్టపడాలని జీవితానికి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానిని అందుకోవడానికి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని వారికి సూచించారు. ముఖ్యంగా నేటి యువత సిగరెట్లు గుట్కా గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని అలా వాటికి అలవాటు పడితే మీ బ్రతుకులు నాశనం అవడమే కాకుండా మిమ్మల్ని నమ్ముకున్న మీ తల్లిదండ్రులను కూడా మోసం చేసిన వారవుతారని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చదువుపై శ్రద్ధ పెట్టి మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించి మీ తల్లిదండ్రులకు మీకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని త్రిబుల్ రైడ్ చేయడం చట్టరీత్యా నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని సీఐ ఈ సందర్భంగా తెలిపారు.

# క్రిస్టియన్ కాలనీలో అమ్మమాట, అంగన్ వాడి బాట

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో , జూలై 19(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో శుక్రవారం మొనప్పగుట్ట-3, క్రిస్టియన్ కాలనీ టీచర్లు అమ్మమాట, అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ అంగన్ వాడి పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్ వాడి టీచర్లు మాట్లాడుతూ రెండేళ్లు నిండిన పిల్లలకు ప్రతి ఒక్కరూ ప్రైవేట్ స్కూళ్లకు కాకుండా అంగన్ వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రెండేళ్లు నిండిన చిన్నారులకు అంగన్ వాడి కేంద్రాలకు పంపాలని తద్వారా వారికి పౌష్టికాహారంతోపాటు మెరుగైన విద్య అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 31వ డివిజన్ లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం న్యూస్) :** నగరంలోని 31వ డివిజన్ ఆటోనగర్ లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. శుక్రవారం డివిజన్ లో డ్రైనేజీ లలో నెలకొన్న పూడికను తొలగించారు. చెత్త చెదారంతో పాటు పిచ్చిమొక్కలను తొలగించి డ్రైనేజీలలో ఇబ్బందులు లేకుండా చూశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కార్పొరేటర్ మునావర్ ఆలీ మాట్లాడుతూ ఎంఐఎం అధ్యక్షులు ఓవైసీ ఆదేశాల మేరకు వర్షాకాలం దృష్ట్యా డివిజన్ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా డ్రైనేజీ, నాలాలలో చెత్త చెదారంను తొలగించామన్నారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారుల సహకారంతో బ్లీచింగ్ పౌడర్ వేయించామన్నారు. ఖాళీ ప్రదేశాల్లో జేసీబీ ద్వారా చెట్లను తొలగించామని, వర్షపు నీరు నిలువ ఉండకుండా చేశామన్నారు. డివిజన్ లో మున్సిపాలిటీ ఇన్స్పెక్టర్ మహి పాల్, జవాన్ రజాక్ లు జేసీబీ ద్వారా పెద్ద ఎత్తున క్లీనింగ్ పనులు నిర్వహించారన్నారు.

# రాష్ట్ర సలహాదారులు షబ్బీర్ ఆలీని సన్మానించిన ఆదె ప్రవీణ్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు రుణమాఫీ చేసిన సందర్భంగా రాష్ట్ర సలహాదారుల షబ్బీర్ ఆలీకి కాంగ్రెస్ నాయకులు అదే ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మర్రీ మండలంలో రైతు రుణ మాఫీ సందర్భంగా రైతులు ఏర్పాటు చేసినా కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ నీ తెలంగాణా బీసీ మహాసభ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆదే ప్రవీణ్ కుమార్ , కుర్రు రాష్ట్ర అధ్యక్షులు కోనేరు సాయి కుమార్ లు ఘనంగా సన్మానించారు. రైతన్నలకు రుణ విముక్తికీ కృషి చేసినా సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర సలహాదారుల షబ్బీర్ ఆలీకి ధన్యవాదాలు తెలిపారు.

# డ్రైనేజీ పనులకు స్పందించిన కౌన్సిలర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 19 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా వెంగళరావు నగర్ కాలనీకి ఎదురుగా డ్రైనేజీ గుంత ఏర్పడడంతో 28వ వార్డు కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్ స్పందించారు వనపర్తి బస్టాండ్ నుండి కర్నూలు వెళ్లే రోడ్డు మార్గంలో ఎంతో రద్దీగా ఉండే ఈ రోడ్డులో రోడ్డు పక్కనే డ్రైనేజీ గుంత ఏర్పడడంతో నిత్యం ద్విచక్ర వాహనదారులు ప్రయాణికులు అసలే వర్షాకాలం నీటి ప్రభావానికి గుంత ఉన్నట్లు కనిపించకపోవడంతో పాటు గుంతలో పడడం వర్షాకాలం కావడంతో వర్షానికి రోడ్డు పక్కనే గుంత ఉండడం చేత వాహనదారులకు ప్రయాణికులకు ఎంతో ఇబ్బందిగా ఉండడంతో కాలనీవాసుల ఫిర్యాదు మేరకు వార్డు కౌన్సిలర్ మరమ్మతు పనులు చేయించడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.